ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 10.07.2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూజీలాండ్ లో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆక్లాండ్ లో ఘన స్వాగతం లభించింది.

2. దేశంలో అందరికీ ఆరోగ్య సంరక్షణ సేవలు అనేందుకు సాంకేతికతను పూర్తిగా ఉపయోగించుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి జేపి నడ్డా చెప్పారు.

3. దేశంలో ఆకాంక్ష జిల్లాల్లో సమగ్ర గ్రామీణాభివృద్ధికి సంబంధించి నీ తి ఆయోగ్ - టాటా, ఎయిర్ టెల్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.

4. భారత్, ఇంగ్లండ్ మహిళా జట్ల మధ్య చారిత్రాత్మకమైన ఏకైక టెస్ట్ మ్యాచ్ ఈరోజు లార్డ్స్ మైదానంలో ప్రారంభమైంది.

**PM-AUCKLAND WELCOME:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం ఆక్లాండ్‌లో జరిగిన ప్రవాస భారతీయుల ఘన స్వాగత కార్యక్రమంలో భారతదేశపు సంపన్న సాంస్కృతిక వారసత్వ వైవిధ్యాన్ని వీక్షించారు. సోషల్ మీడియా పోస్ట్‌ల ద్వారా ప్రధానమంత్రి ఈ విషయాన్ని పంచుకుంటూ... ఈ ప్రదర్శనలలో పంజాబ్, తమిళనాడు సంస్కృతులతో పాటు కర్ణాటక, హిందుస్తానీ శాస్త్రీయ సంగీతాల సమ్మేళనం, వందేమాతరం అద్భుతమైన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. తరాలు, ఖండాలు దాటినా భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్నందుకు, అలాగే భారత్-న్యూజిలాండ్ దేశాల మధ్య ఉన్న బలమైన ప్రజా

సంబంధాలను మరింత పటిష్టం చేస్తున్నందుకు మోదీ ప్రవాస భారతీయులను అభినందించారు. నాద్ వోకల్ ఎన్‌సెంబుల్ చేసిన ప్రదర్శనను వీక్షించడం పట్ల కూడా ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలను ఒకటిగా చేర్చే అద్భుతమైన శక్తి సంగీతానికి ఉందని, నేటి ప్రదర్శన భారత్-న్యూజిలాండ్ దేశాల మధ్య ఉన్న స్నేహబంధం ఆప్యాయతను, లోతును ఎంతో అందంగా ప్రతిబింబించిందని ఆయన పేర్కొన్నారు..

NSD

**REV. JAISHANKAR – OMAN:**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు మస్కట్‌లో ఒమన్ విదేశాంగ మంత్రి బదర్ బిన్ హమద్ అల్ బుసైదీతో సమావేశమై, ఇరు దేశాల మధ్య వివిధ రంగాలలో పరస్పర సహకారంపై చర్చలు జరిపారు. సోషల్ మీడియాలో డాక్టర్ జైశంకర్ ఈ విషయాన్ని తెలియజేస్తూ... వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ, సముద్రయానం, సాంకేతికత, రక్షణ, సైబర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలపై ఈ చర్చలు ప్రధానంగా సాగాయని పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలు, అలాగే అక్కడ శాంతి, స్థిరత్వాలను నెలకొల్పేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై కూడా ఇరువురు నేతలు సమగ్రంగా అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ చర్చలు భారత్-ఒమన్ దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం బలాన్ని, పరస్పర నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయని జైశంకర్ స్పష్టం చేశారు. మరోవైపు, భారత్-ఒమన్ దేశాల మధ్య శతాబ్దాలుగా ఉన్న పురాతన సముద్రయాన సంబంధాలు ఇరు దేశాల ప్రజలను అనుసంధానించాయని, ఇవి ప్రస్తుతం ఇరు దేశాల భాగస్వామ్యానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని ఒమన్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.

NSD

**VP VISIT-BIHAR:**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపు బీహార్‌లోని గయాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా, అక్కడ ఉన్న 'బీహార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్

రూరల్ డెవలప్‌మెంట్' లో బీహార్ శాసనసభ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమ ప్రారంభ సమావేశాన్ని ఉద్దేశించి ఉప రాష్ట్రపతి ప్రసంగించనున్నారు.

NSD

**INDIAN COAST GUARD – CONFERENCE:**

భారత తీరరక్షక దళం ఈరోజు న్యూఢిల్లీలోని కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయంలో ఒక సదస్సును నిర్వహించింది. భవిష్యత్తులో కోస్ట్ గార్డ్ ఉపయోగించబోయే ప్లాట్‌ఫారమ్‌లపై చర్చించేందుకు ప్రముఖ భారతీయ షిప్‌యార్డులు డిజైన్ హౌస్‌లను ఈ సదస్సు ఒకచోటకు చేర్చింది. భవిష్యత్తులో బహుళ-విధులను నిర్వర్తించే కోస్ట్ గార్డ్ నౌకల నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆధునిక సాంకేతికతలను అవలంబించడం, డిజిటల్ వాలిడేషన్, అధునాతన నౌకల డిజైన్ విధానాలు కొత్తగా ఎదురవుతున్న కార్యాచరణ సవాళ్లపై ఈ చర్చలు ప్రధానంగా సాగాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**GOYAL-REVIEW MEET:**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు న్యూఢిల్లీలో నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ వాణిజ్య శాఖ అధికారులతో కలిసి ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉత్పాదకత సేవల పరిధిని మెరుగుపరచడం కోసం వివిధ శాఖల మధ్య సహకారాన్ని పెంచడం, సంస్థాగత సామర్థ్యాలను బలోపేతం చేయడం ఉత్తమ పద్ధతులను అవలంబించడం వంటి అంశాలపై ఈ చర్చలు ప్రధానంగా సాగాయని గోయల్ పేర్కొన్నారు.

NSD

**MEGHWAL - MONSOON SESSION:**

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘువాల్ డాక్టర్ ఎల్. మురుగన్ ఈరోజు పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో రాబోయే వర్షాకాల సమావేశాల ఏర్పాట్లను సమీక్షించారు. పార్లమెంట్ సమావేశాలు ఈనెల 20వ తేదీన ప్రారంభమై ఆగస్టు 13వ తేదీ వరకు కొనసాగుతాయి. రాబోయే ఈ సమావేశాలలో ప్రవేశపెట్టేందుకు షెడ్యూల్ చేసిన

శాసనసభాపరమైన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించామని, అలాగే దీనికి సంబంధించి మార్గదర్శకాలను జారీ చేశామని పేర్కొన్నారు.

NSD

**NADDA- ABDM REVIEW MEETING:**

అందరికీ ఆరోగ్య రక్షణ కల్పించడంలో సాంకేతికత ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా చెప్పారు. ఈరోజు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పురోగతిని సమీక్షించడానికి మిషన్ స్టీరింగ్ గ్రూప్ 3వ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆరోగ్య పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా అవతరించిందని, దీని కింద దాదాపు 94 కోట్ల ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నంబర్లు సృష్టించబడ్డాయని 105 కోట్ల ఆరోగ్య రికార్డులు అనుసంధానించబడ్డాయని ఈ సమావేశంలో, గుర్తించారు. అలాగే జాతీయ డిజిటల్ ఆరోగ్య రిజిస్ట్రీలలో 5.33 లక్షల ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు దాదాపు పది లక్షల మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులు నమోదు చేసుకున్నారని ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రస్తావించారు. ABDM కింద ఒక బలమైన డిజిటల్ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాల వ్యవస్థ ఏర్పాటయిందని, తదుపరి దశలో దేశవ్యాప్తంగా దీని వినియోగాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లడంపై దృష్టి పెట్టాలని అన్నారు.

NSD

**NITI AAYOG-TATA:**

సమన్వయ ఆధారిత విధానం ద్వారా ఆకాంక్ష బ్లాకులలో సమగ్ర గ్రామీణాభివృద్ధిని పెంపొందించడం కోసం నీతి ఆయోగ్, టాటా మోటార్స్ ఫౌండేషన్‌తో ఒక అవగాహనపై సంతకం చేసింది. గ్రామీణ సంస్థలను బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాల లభ్యతను మెరుగుపరచడం, వ్యవసాయం జీవనోపాధిని పెంపొందించడం, ఆరోగ్యం పోషకాహారాన్ని పెంపొందించడం, విద్య గ్రామీణ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం, అలాగే స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల నేతృత్వంలోని జీవనోపాధికి మద్దతు ఇవ్వడంపై ఈ భాగస్వామ్యం ప్రధానంగా దృష్టి సారిస్తుందని నీతి ఆయోగ్ పేర్కొంది. దేశవ్యాప్తంగా ఉన్న

Aspirational Blockలలో విద్యాపరమైన ఫలితాలను బలోపేతం చేయడం కోసం నీతి ఆయోగ్, భారతీ ఎయిర్‌టెల్ ఫౌండేషన్‌తో కూడా ఒక అవగాహనా ఒప్పందం పై సంతకం చేసింది. ప్రాథమిక అభ్యాసాన్ని బలోపేతం చేయడం, ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించడం, డిజిటల్ అభ్యాసాన్ని ప్రోత్సహించడం పిల్లల కోసం అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం ద్వారా పాఠశాల విద్య నాణ్యతను మెరుగుపరిచే చర్యలకు ఈ భాగస్వామ్యం మద్దతు ఇస్తుందని పేర్కొంది.

NSD

**SC-RAM TEMPLE:**

అయోధ్యలోని రామాలయంలో విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పలు పిటిషన్లను సుప్రీంకోర్టు సోమవారం విచారించనుంది. రామాలయంలో విరాళాల దొంగతనం ఆరోపణలకు సంబంధించి అరెస్ట్ అయిన ఎనిమిది మంది నిందితులలో ముగ్గురికి అయోధ్య కోర్టు జూలై 7న ఒక రోజు పోలీసు రిమాండ్ మంజూరు చేసింది. స్థానిక కోర్టు గత నెల 29న నిందితులు ఎనిమిది మందికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. రామాలయానికి వచ్చిన విరాళాల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, ఆలయ ట్రస్ట్ చేసిన అభ్యర్థన మేరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత నెల 13న ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.

NSD

**OPERATION AMISTAD:**

వెనిజులా నుండి భారత బృందం ఈరోజు న్యూఢిల్లీకి తిరిగి చేరుకోవడంతో 'ఆపరేషన్ అమిస్టాడ్' విజయవంతంగా ముగిసింది. వెనిజులాలో ఇటీవల సంభవించిన భూకంపాల నేపథ్యంలో ఈ మానవీయ సహాయం విపత్తు సహాయక చర్యల మిషన్‌ను ప్రారంభించారు. భారతదేశం అందించిన సమయానుకూల సహాయం, మద్దతు సంఘీభావానికి గాను వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

NSD

**TEST CRICKET - IND VS ENG**:

హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ఈరోజు లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో తలపడుతోంది. లార్డ్స్ మైదానంలో జరుగుతున్న మొట్టమొదటి మహిళల టెస్ట్ మ్యాచ్ ఇదే కావడం గమనార్హం, భారత్, ఇంగ్లాండ్ మహిళల క్రికెట్ జట్లు టెస్టుల్లో తలపడటం ఇది 16వ సారి. గత 15 మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ కేవలం ఒక్కసారి మాత్రమే విజయం సాధించగా, భారత్ మూడు విజయాలను తన ఖాతాలో వేసుకుంది. మిగిలిన 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

NSD

**WIMBLEDON- MEN'S SINGLES**:

వింబుల్డన్ టెన్నిస్‌లో, బ్రిటీష్ వైల్డ్‌కార్డ్ ప్లేయర్ ఆర్థర్ ఫెరీ జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ మధ్య మొదటి పురుషుల సింగిల్స్ సెమీఫైనల్ మ్యాచ్ ప్రస్తుతం కొనసాగుతోంది. ఈరోజు జరగనున్న రెండవ సెమీఫైనల్‌లో, ప్రపంచ నంబర్ 1 డిఫెండింగ్ ఛాంపియన్ అయిన ఇటలీకి చెందిన యాన్నిక్ సిన్నర్, ఏడుసార్లు వింబుల్డన్ ఛాంపియన్‌గా నిలిచిన సెర్బియా ఆటగాడు నోవాక్ జకోవిచ్‌తో తలపడనున్నారు.

NSD

**PM-AUCKLAND WELCOME:** Prime Minister Narendra Modi witnessed a vibrant celebration of India’s rich cultural heritage during the community welcome in Auckland this evening. In a series of social media post, the Prime Minister said that the performances showcased the cultures of Punjab, Tamil Nadu, a fusion of Carnatic and Hindustani classical music, and a stirring rendition of Vande Mataram. Mr Modi complimented the diaspora for keeping India’s cultural heritage vibrant across generations and continents and for strengthening the enduring people-to-people bonds between India and New Zealand. The Prime Minister also expressed delight to witness the performance by the Naad Vocal Ensemble. He said, music has a unique ability to bring people together and today’s performance beautifully reflected the warmth and depth of India-New Zealand friendship.